క్లుప్తంగా

పేద విద్యార్థులకు సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న దాతలు

శ్రీకాకుళం కల్చరల్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాంతాకళ్యాణ్ అనురాగ నిలయంలో గురువారం చిన్నారులకు పలువురు ఆర్థిక సాయం అందించారు. యోగా గురువు యోగా రామారావు కుమారుడు ఎంవీఎస్ జ్యోతి ప్రసాద్ తరఫున రూ.15వేలు, న్యాయవాది ఇందిరా ప్రసాద్ రూ.10వేలు ఆర్థిక సాయం చేసినట్లు రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కనుగుల దుర్గా శ్రీనివాసరావు, నిక్కు అప్పన్న, అనురాగ నిలయం సిబ్బంది ఆశాకిరణ్, సాయి సుధాకర్, లలితాకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌ఐ అరుణకుమారి

శ్రీకాకుళం న్యూకాలనీ: ఇంటి నుంచి బయలుదేరి పాఠశాల, కళాశాలల్లో చదువుల కోసం వస్తున్న విద్యార్థినులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం మహిళా పోలీస్‌స్టేషన్ ఏఎస్‌ఐ కె.అరుణకుమారి సూచించారు. నగరంలోని హెచ్‌పీఎన్ డిగ్రీ కళాశాలలో గురువారం శక్తియాప్‌పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండాలన్నారు. కొత్త వ్యక్తుల పట్ల ఆకర్షితులు కావద్దని, సోషల్‌మీడియాలో లేనిపోని పరిచయాలు పెంచుకోవద్దని, చదువుపై శ్రద్ధ పెట్టాలని హితవుపలికారు. కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ సంతోషికుమారి, ప్రిన్సిపాల్ తమ్మినేని రామారావు, కొత్తకోట రవీంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.

లక్ష్మణరావు మృతికి సంతాపం



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కిరణ్

రణస్థలం: పాతర్లపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ గొర్లె లక్ష్మణరావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించారు. ఆయన భౌతికకాయానికి విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పిన్నింటి సాయికుమార్, సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ, మాజీ ఎంపీపీ గొర్లె విజయకుమార్, పలువురు అడ్వకేట్‌లు, సోదరుడు గొర్లె రాము, తదితరులు ఉన్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు, కూటమి నాయకులు అంతమయాత్రలో పాల్గొని నివాళి అర్పించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



గాయపడిన ఢిల్లీశ్వరరావు

శ్రీకాకుళం క్రైమ్: జిల్లాకేంద్రంలోని వైఎస్సార్ కూడలి రోడ్డులో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలో సెల్‌షాపు నిర్వహిస్తున్న అలపాన ఢిల్లీశ్వరావు మిత్రుడి బైక్ వెనక కూర్చొని పాతబస్టాండ్ నుంచి ఏడురోడ్ల కూడలి వైపు వస్తున్నాడు. అదే సమయంలో ఎచ్చెర్ల మండలం బొంతలకోడూరుకు చెందిన ముగ్గురు యువకులు సెకెండ్ షో సినిమా చూసేందుకై నగరానికి వస్తూ వీరిని ఢీకొట్టారు. ఈ ఘటనలో ఢిల్లీశ్వరరావు రోడ్డుపై పడిపోవడంతో గాయాలయ్యాయి. 108 అంబులెన్స్ రాక ఆలస్యం కావడంతో ట్రాఫిక్ పోలీసులు ఆటోలో రిమ్స్‌కు తరలించారు.

జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం



జీఆర్‌సీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్

రణస్థలం: మహిళల హక్కుల కోసం, లింగ వివక్ష లేకుండా అన్నింటిలోనూ నిర్ణయాధికారం తీసుకునేలా జెండర్ రిసోర్స్ సెంటర్ పనిచేస్తుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. రణస్థలం వెలుగు కార్యాలయ ఆవరణలో జెండర్ రిసోర్స్ సెంటర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల పట్ల జరుగుతున్న హింస, వేధింపులకు వ్యతిరేకంగా జీఆర్‌సీ సెంటర్ సహాయంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు, ఏపీఎం మాధవీలత, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కాలువలు తవ్వారు..

నిర్లక్ష్యంగా వదిలేశారు!

- గోవిందపురం గ్రామస్తులకు పాట్లు
- పట్టించుకోని అధికారులు



గోవిందపురంలో కాలువల కోసం తవ్వేసి వదిలేసిన దృశ్యం



ఇళ్లలోకి వెళ్లేందుకు తాత్కాలికంగా వేసిన చెక్క పలకలు

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని చాపురం పంచాయతీ గోవిందపురం గ్రామస్తులను కాలువ కష్టాలు వెంటాడుతున్నాయి. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ కాలువలు పేరిట ఇటీవల అర కిలోమీటరు పరిధిలో ఇంటి గుమ్మాలను అనుసరించి గోతులు తవ్వారు. పనులు సకాలంలో పూర్తి చేస్తామంటూ హడావిడి చేశారు. ఇంతలో టీడీపీ నాయకులు కమీషన్ల కక్కుర్తి కారణంగా సంబంధిత కాంట్రాక్టర్ మధ్యలోనే పనులు ఆపేశారని గ్రామస్తులు చెబుతున్నారు. ఓవైపు రాకపోకలకు సరైన దారి లేక, మరోవైపు పనులు పూర్తికాక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రిపూట ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని నడవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొందరు కాలువపై వేసిన తాత్కాలిక పలకలపై నడుస్తూ పడిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పనులు పూర్తిచేస్తాం

గోవిందపురంలో త్వరితగతిన పనులు పూర్తిచేస్తాం. డ్రైనేజీతో పాటు రోడ్లకు కుడా ప్రతిపాదనలు పంపించినట్లు తెలిసింది. కాంట్రాక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం.

– ప్రసాదరావు, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్

జారిపడ్డా..



కాలువలు నిర్మిస్తామంటూ కొన్ని రోజుల కిందట తవ్వేసి వదిలేశారు. పనులు జరగకపోవడంతో గోతులు ప్రమాదకరంగా మారాయి. ఇటీవలే కాలువలో జారడంతో కాలు పట్టేసింది. ఇప్పటికైనా పాలకులు స్పందించాలి.

– రాజారావు, గోవిందపురం

అధికారులు స్పందించాలి



వర్షాలు పడినప్పుడు నరక యాతన అనుభవిస్తున్నాం. ఇంట్లోకి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన చెక్క పలకలు సైతం విరిగిపోతున్నాయి. ఇలాగైతే ఇంట్లో ఉండటం కష్టమే. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలి.

– అప్పలరాజు, గోవిందపురం

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం



వల్లభరావుపేటలో చంద్రబాబు మోసాలు వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు గాలికొదిలేసి రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ మండిపడ్డారు. రణస్థలం మండలం వల్లభరావుపేట, దేరసాం, పాతర్లపల్లి గ్రామాల్లో గురువారం బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రజలకు చెప్పిన మోసపూరిత హామీలను వీడియో రూపంలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు మూడు గ్యాస్ బండలు ఉచితమని చెప్పి గాలికొదిలేశారని విమర్శించారు. తల్లికి వందనం పథకం కొంతమందికే వేసి మిగిలిన వారికి అన్యాయం చేశారని దుయ్యబట్టారు. ఉచిత బస్సు జాడే లేదన్నారు. చేయూత రూ.18,500, ఆడబిడ్డ నిధి రూ.1,500 తదితర హామీలు అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు మోసాలను గుర్తించి కూటమి నాయకులు గ్రామాల్లోకి వస్తే నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన పోరాడేందుకు వైఎస్సార్ సీపీ నిరంతరం అండగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి పిన్నింటి సత్యంనాయుడు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు గొర్లె అప్పలనాయుడు, ఎచ్చెర్ల మహిళా విభాగం అధ్యక్షురాలు గురాన తిరుమల మానస, వివిధ విభాగాల అధ్యక్షులు మజ్జి రమేష్, దన్నాన హరి, ఆర్.ఎస్.రెడ్డి, ముద్దాడ రాజశేఖర్, డొప్ప రాము, మహంతి రామసత్యం, నేతల కృష్ణ, చందక రమణ, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు రెడ్డి విశ్వేశ్వరరావు, సర్పంచ్‌లు గొర్లె రాధాకృష్ణ, మీసాల రామారావు, ఎంపీటీసీలు పతివాడ సత్యం, సుంకర కిషోర్‌కుమార్, కరిమజ్జి రమణ, ఉప్పాడ అప్పన్న, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డేటా సైన్స్‌కు ప్రాధాన్యం



మాట్లాడుతున్న డేటా సైన్స్ ప్రొఫెసర్ స్వరూప

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రస్తుతం డేటా సైన్స్, ఏఐ కోర్సులకు ఎనలేని ప్రాధాన్యత ఏర్పడిందని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల (ఐతమ్) టెక్కలి డేటా సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ స్వరూప అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఎల్ఐసీ కార్యాలయానికి సమీపంలో ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో డేటా సైన్స్ ఇంటర్నల్ ఫెస్ట్ విస్మయహ–2025లో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి రంగంలో డేటా విశ్లేషణకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రస్తుతం అన్ని కార్పొరేట్ సంస్థలు డేటా ఎనలిస్టులను నియమించుకుంటున్నాయని వివరించారు. అనంతరం ఫెస్ట్‌లో వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ బీఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.వేణు, కంప్యూటర్ విభాగాధిపతి ఎల్.ప్రసాదరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


మాట తప్పడమే చంద్రబాబు నైజం



సీపన్నాయుడుపేటలో బాబు మోసాలను వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఎన్నికల ముందు బూటకపు హామీలు ఇవ్వడం.. అధికారంలోకి వచ్చాక మాట తప్పడం సీఎం చంద్రబాబునాయుడు నైజమని వైఎస్సార్ సీపీ మహిళా నాయకురాలు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి అన్నారు. దేశంలో మోసానికి ష్యూరిటీ ఇచ్చే ధైర్యం ఒక్క చంద్రబాబుకే ఉందన్నారు. గురువారం 43వ డివిజన్ సీపన్నాయుడుపేటలో ఇన్‌చార్జి సీపాన రామారావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ...మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి బాబు మోసాలను వివరించారు. ఇంటి ముంగిటకే వచ్చి ఇచ్చే రేషన్ బియ్యాన్ని రేషన్ డిపోలకు అప్పగించి ప్రజలందరికి వ్యయప్రయాసల్ని పెంచేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వాలు ప్రజలకు సంక్షేమాన్ని అందించాలే తప్ప ఇబ్బంది పెట్టి పేద మోసం చేయకూడదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గేదెల పురుషోత్తం, నగర అధ్యక్షుడు సాధు వైకుంఠరావు, గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షుడు రౌతు శంకరరావు, పట్టణ బీసీ విభాగం అధ్యక్షుడు గద్దిబోయిన కృష్ణ యాదవ్, తేజ, వై.నాగరాజు, సత్యనారాయణ, శాంతారావు, కింజరాపు రమేష్, వానపల్లి రమేష్, భైరి మురళి, తోట తారక్, కర్రి రంగాజీదేవ్, కర్నేన హరి, ఎస్.భాస్కర్, ఖాన్, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి నాటికి ప్లాస్టిక్ నిషేధం



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో సంపూర్ణ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు కచ్చితంగా జరగాలని కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు అన్నారు. ఈ మేరకు 50 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి ప్రతిజ్ఞ్ఞకరూ ప్రణాళికాబద్ధంగా పని చేయాలన్నారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వాడితే భావితరాలకు కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలన్నారు. షాపుల యజమానులు కచ్చితంగా చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గుడ్డ సంచులు, బయోప్లాస్టిక్ మాత్రమే వాడాలని, లేకుంటే మునిసిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. టీ–షాపుల్లో గాజు/పింగాణి, స్టీల్ గ్లాసులు మాత్రమే వాడాలన్నారు. వినాయక మండపాల్లో ప్లాస్టిక్‌ను వాడకుండా పర్యావరణ హిత వినాయక చవితి చేసుకునేలా అవగాహక కల్పించాలన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, స్కూళ్లు, కళాశాలలు, సంఘాలు, హాస్పిటల్స్, షాపింగ్ మాల్స్, హోటల్స్, షాప్స్, వీధి విక్రయ దారులు, మెప్మా సిబ్బంది ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్, పర్యావరణ ఇంజనీరు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం



వాడాడలో చంద్రబాబు మోసాలను క్యూఆర్ కోడ్ ద్వారా వివరిస్తున్న ఎంపీపీ గొండు రఘురామ్, నాయకులు

గార: సూపర్ సిక్స్ పేరు చెప్పి అన్ని వర్గాల ప్రజలను సీఎం చంద్రబాబు మోసం చేశారని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. గార మండలం వాడాడ పంచాయతీలో గురువారం బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు క్యూఆర్ కోడ్ ద్వారా చంద్రబాబు ఇచ్చిన హామీల వివరాలను చూపించారు. వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న వైనాన్ని వివరించారు. రైతులకు, తల్లిదండ్రులకు ఏడాది పాటు పైసా ఇవ్వకుండా కాలయాపన చేశారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకాన సురేష్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మార్పు దుర్గా పృథ్వీరాజ్, అరవల రామకృష్ణ, పీస శ్రీహరిరావు, వమరవల్లి ఉదయభాస్కరరావు, బరాటం నాగరాజు, గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడు ఎస్.సత్యనారాయణ, గురువు అప్పలనాయుడు, అల్లు ముఖలింగం, కంచు భాస్కరరావు, గురువు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

గొంటి, బలరాంపురం...



గొంటిలో బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

చంద్రబాబు ఏడాది పాలన మోసాలమయమని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి అన్నారు. గొంటి, బలరాంపురం పంచాయతీల్లో మండల పార్టీ అధ్యక్షుడు పీస గోవిందరాజులు అధ్యక్షతన బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. రైతులకు గత ఏడాది పెట్టుబడి సాయం ఇవ్వలేదని, ఈ ఏడాది ఇంకా ఇవ్వకపోవడంతో అప్పులు పాలవుతున్నారన్నారు. 50 ఏళ్లకే పింఛను హామీ ఇచ్చి ఎగనామం పెట్టారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం నిధులు విడుదల చేయకపోవడంతో పేదలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముంజేటి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ శిమ్మ ధర్మరాజు, ఎంపీటీసీ కోట రామారావు, కోనాడ నర్సింగరావు, కోనాడ నర్సింహులు, అంధవరపు బాలకృష్ణమూర్తి, తాన్నె అప్పలరాజు, పిల్లల రమేష్, జోగి జగన్మోహన్, జోగి కన్నబాబు, బద్దు అప్పలరాజు, డొంకాన చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేసేదెప్పుడు?



సంతవురిటిలో చంద్రబాబు మోసాలను వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జి.సిగడాం: ఎన్నికల ముందు ప్రజలకు చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్‌తోపాటు 143 హామీలు ఇచ్చి గద్దెనెక్కారని, తర్వాత వాటిని అమలు చేయకుండా మోసం చేశారని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జిల్లా అధికార ప్రతినిధి పిల్లల శివకుమార్ అన్నారు. గురువారం సంతవురిటి, పాలఖండ్యాం గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు దోల వెంకటరమణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగ యువతకు, అక్కచెల్లెళ్లకు, రైతులను మోసం చేసే ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బుడారి లక్ష్మణరావు, వడిశ మహేశ్వరరావు, పున్నాన అక్కలనాయుడు, విక్రం కోటిబాబు, ఉప సర్పంచ్ ఇజ్జి గోవిందరావు, జిల్లా కార్యదర్శి పేడాడ శ్రీరామమూర్తి, యువజన విభాగం సభ్యుడు బాలి అప్పలసూరి, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, గేదెల నారాయణరావు, గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షుడు ఈసర్ల గోవిందరావు, ఐటీ వింగ్ అధ్యక్షుడు చిత్తిరి మోహన్, నాయకులు రాయపురెడ్డి సూర్యనారాయణ, బాలబొమ్మ కోటేశ్వరరావు, బత్తుల చంద్రశేఖర్, చిత్తిరి గరికినాయుడు, బాలబొమ్మ శ్రీనివాసరావు, దకర కృష్ణ, లోలుగు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆదర్శ ఉద్యోగులకు అభినందనలు



ఆదర్శ ఉద్యోగులను అభినందిస్తున్న ఆర్టీసీ అధికారులు

శ్రీకాకుళం అర్బన్: ఆర్టీసీలో అత్యధిక కేఎంపీఎల్ సాధించిన డ్రైవర్లు, అత్యధిక ఈపీకే సాధించిన కండక్టర్లకు, గ్యారేజీలో ప్రతిభ కనబరిచిన మెకానిక్‌లకు గురువారం ఆర్టీసీ శ్రీకాకుళం-1 డిపోలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఒకటో డిపో మేనేజర్ హనుమంతు అమరసింహుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జోన్-1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మానంద రెడ్డి చేతుల మీదుగా 1, 2 డిపోల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ ఆర్టీసీని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్టీసీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ కింతలి కిరణ్ కుమార్, రెండో డిపో మేనేజర్ కె.ఆర్.ఎస్.శర్మ, 1, 2 డిపోల అసిస్టెంట్ మేనేజర్లు సంతోష్ కుమార్, గంగరాజు, జోన్ విజిలెన్స్ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ ఉద్యోగులు వీరే..

శ్రీకాకుళం ఒకటవ డిపో పరిధిలో కండక్టర్ ఎల్‌కే రాజు, డ్రైవర్లు ఎస్.వి.రమణ, బి.వి.ఆర్.మూర్తి, గ్యారేజ్ మెకానిక్ సనపల శ్రీనివాసరావు, శ్రీకాకుళం రెండో డిపో నుంచి కండక్టర్ జేఎస్ రాజు, డ్రైవర్లు ఎంసీహెచ్ రావు, యు.ఎస్.రావు, మెకానిక్ ఏఎస్‌రావు తదితరులు ఉన్నారు.

న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

శ్రీకాకుళం కల్చరల్: షారోన్ ఆశ్రమంలో హెచ్‌ఐవీ పాజిటివ్ కుటుంబాలతో గురువారం సమావేశం నిర్వహించారు. అప్‌హోల్డ్ సంస్థ చైర్మన్ ఫిలిప్ తిమోతి ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన గృహ సర్వే జరిగింది. అనంతరం 20 కుటుంబాలకు డ్రై రేషన్ న్యూట్రిషన్ కిట్లు అందజేశారు.

గురుకుల సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

ఎచ్చెర్ల: దుప్పలవలసలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల (బాలురు)లో 2025–25 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ, 6వ తరగతులతో పాటు ఇంటర్మీడియట్‌లో మిగులు సీట్లకు స్పాట్ అడ్మిషన్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నామని ప్రిన్సిపల్ బుచ్చిరాజు గురువారం తెలిపారు. పూర్తి వివరాలకు కళాశాలలో గానీ, 9704550004 నంబర్‌ను గానీ సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

రేపు ఏకపాత్రాభినయ పోటీలు

శ్రీకాకుళం కల్చరల్: పౌరాణిక, సాంఘిక, జానపద పద్య ఏకపాత్రాభినయ పోటీలు ఈ నెల 2న బాపూజీ కళామందిర్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరుగుతాయని సమాఖ్య సభ్యులు పన్నాల నర్సింహమూర్తి, ఎల్.రామలింగస్వామి, రామచంద్రదేవ్ గురువారం తెలిపారు. కళాకారులతో పాటు వచ్చిన వారికి, ప్రేక్షకులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు



విజయలక్ష్మి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం న్యూకాలనీ: విధినిర్వహనలో అందించిన సేవలే ఎనలేని గుర్తింపును తీసుకొస్తాయని శ్రీకాకుళం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఆర్.విజయకుమారి అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో గురువారం స్కూల్ అసిస్టెంట్ కర్ణాయన విజయలక్ష్మి ఉద్యోగ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విజయలక్ష్మి, చిరంజీవి దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత డీఈఓ గార పగడాలమ్మ, హెచ్ ఎం సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.